ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -143 పేజీలు - 08 వెల - 04/- బుధవారం12 మార్చి 2025

# నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం

- మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ
- అత్యున్నత పురస్కారంతో సత్కారం
- మారిషస్ అధ్యక్షుడికి గంగాజలాన్ని కానుకగా ఇచ్చిన నరేంద్ర మోదీ
- గంగాజలంతో పాటు పలు బహుమతులు అందజేసిన నరేంద్ర మోదీ
- మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్న నరేంద్ర మోదీ



2లో

# శాంతిభద్రతలకు పెద్దపీట



## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రసంగం

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని వెల్లడి
- మహిళా భద్రతకు శక్తి యాప్ రూపకల్పన చేశామని వివరణ



**అమరావతి మార్చి11ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో శాంతిభద్రతల అంశంపై ఆయన ప్రసంగించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ఆడబిడ్డల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం పెరగడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. ఈ సమస్యను అరికట్టడానికి "ఈగల్" వ్యవస్థను ప్రవేశపెట్టామని, గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గంజాయి సాగు చేసేవారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ రవాణాను అడ్డుకోవడానికి సరిహద్దుల్లో ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

మిగతా 2లో

# నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి

- తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు పెరుగుతాయన్న రాజ్‌నాథ్ సింగ్
- పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా ఉంటుందన్న రాజ్‌నాథ్ సింగ్
- అభ్యంతరాలు ఉంటే ఆ అంశాలను స్టాలిన్ లేవనెత్తవచ్చన్న కేంద్ర మంత్రి



2లో

# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

- రాజధాని నిర్మాణం కోసం వివిధ మార్గాల ద్వారా నిధులు
- గతంలో 30వేల ఎకరాలు కావాలన్న జగన్
- అమరవాతిని నిర్లక్ష్యం చేశారు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి నారాయణ వెల్లడి



2లో

# జగన్ పాలనలో వ్యవసాయానికి పెద్దపీట

రైతులను అన్ని విధాలా ఆదుకున్నాం

మండలిలో వ్యవసాయపై చర్చలో బొత్స, వరుదు కళ్యాణి

# ఏపీలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలకు ప్రతిపాదనలు

: మంత్రి నారా లోకేశ్

- కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- ప్రత్యేక అవసరాలున్న పిల్లల గురించి ప్రశ్నించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్
- సమాధానమిచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



**అమరావతి మార్చి11ఆంధ్ర ప్రగతి:** వివిధ రకాల రుగ్మతలకు గురై ప్రత్యేక ఏర్పాట్లు (స్పెషల్ నీడ్స్) అవసరమైన పిల్లలు ఇంట్లో ఉన్నపుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారు, వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మిగతాది 2లో...

# నీళ్లను ఆంధ్రాకు వదిలి తెలంగాణలో పంటలను ఎండబెడుతున్నారు

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కన పెట్టిందని కేటీఆర్ విమర్శ
- కాంగ్రెస్ వచ్చింది... కరవు తెచ్చిందని ఎద్దేవా
- బీఆర్ఎస్ హయాంలో రెండు పంటలకు నీరు ఇచ్చామన్న కేటీఆర్



**మార్చి11ఆంధ్ర ప్రగతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కనపెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలిపెట్టడం ద్వారా తెలంగాణలో పంటలను ఎండబెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు రెండు పంటలు పండించుకోవడానికి నీళ్లు ఇచ్చామని అన్నారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది... మిగతాది 2లో...

# అంగన్‌వాడీలను మోసం చేసిన ప్రభుత్వం

సమస్యలపై నిలదీస్తే అణచివేస్తారా?

మీడియా సమావేశంలో మండిపడ్డ షర్మిల




2లో

# దూసుకొచ్చిన మృత్యువు

- కర్నూలు జిల్లా ఆదోనిలో విషాదం...
- రెండు బైక్‌లను ఢీకొన్న కర్నాటక బస్సు
- ఐదుగురు వ్యక్తుల దుర్మరణం



**కర్నూలు మార్చి11ఆంధ్ర ప్రగతి:** కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదోని మండల పరిధిలోని పాండవగల్లు గ్రామం వద్ద రెండు బైక్‌లను కర్నాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే నలుగురు స్పాట్‌లో మృతి చెందగా... తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తిని హుటాహుటిన ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆ వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయాడు.

2లో

# పాకిస్థాన్ లో రైలును హైజాక్

- బలూచిస్థాన్ కోసం పోరాడుతున్న బీఎల్ఏ
- జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై దాడి
- బందీలుగా 400 మంది ప్రయాణికులు



2లో

# శాంతిభద్రతలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)
మంగళవారం సీఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ.. తాను సైతం ఎన్నికల హడావుడిలో ఉండి వైఎస్ వివేకా హత్యపై అర్థం కానీ పరిస్థితి నెలకుందని వివరించారు. హోమ్ మంత్రి, ఉన్నతాధికారులు, డిజిపి ఇంతమంది ఉండి కూడా వైఎస్ వివేకా హత్య అర్థం కాలేదన్నారు. తామంతా తొలుత గుండెపోటు అనుకున్నామని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె వైఎస్ సునీత పోస్ట్ మార్టం నిర్వహించాలన్నారు. కాబట్టి అసలు విషయం తెలిసిందని చెప్పారు. నా చేతిలో కత్తి ఫొటో పెట్టి.. నారా సుర రక్త చరిత్ర అని రాయించారన్నారు. తన రాజకీయ జీవితంలో హత్య రాజకీయాలు లేవని ఆయన కుండబద్దలు కొట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు జాగ్రత్త ఉండాలి.. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చెయ్యడం ఎమ్మెల్యేల బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో ఎదురు దాడి చేస్తే తప్పించు కోలేరు.. ప్రేమ పేరుతో మహిళలను ముగ్గులోకి దింపుతున్నారు.. ఇలాంటివి సహించేది లేదు.. చిన్న చిన్న అమ్మాయిలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ దొరికినా అయిపోతారు జాగ్రత్త అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. సమస్యలు చెప్పాలనుకుంటే చెప్పండి.. కానీ, రౌడీయిజం చేస్తే ఊరుకోం.. శక్తి యాప్ అందరూ ఇంస్టాల్ చేసుకోవాలి.. ఒకసారి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే బాధ్యత తీసుకోవాలి.. పోలీసులు జాగ్రత్తగా లేకపోతే వారిపై కూడా చర్యలు ఉంటాయి.. దిశ యాప్ ఒక దిక్కుమాలిన యాప్.. శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోతే చట్టాలు వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. ప్రజల్లో చైతన్యం లేకుంటే చట్టాలకు విలువ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను రక్షణగా వాడుకోవాలని సూచించారు. మహిళల్లో చైతన్యం తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. శక్తి యాప్ అత్యంత శక్తివంతంగా రూపొందించామన్నారు. పోలీసులు నిర్లక్ష్యం వహించినా వారి ఫెయిల్యూర్ సైతం రికార్డు అవుతుందని చెప్పారు. ఇలాంటి ఉదంతాలు వెలుగు చూస్తే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని రాష్ట్రంలోని ప్రతీ మహిళనూ కోరుతున్నామన్నారు. శక్తి యాప్‌కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా టీడీపీ క్యాడర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతో కీలకమన్నారు. గత వైసీపీ ప్రభుత్వహయాంలో గంజాయి.. డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై అప్పట్లో అధికార వైసీపీని ప్రశ్నిస్తే.. పవిత్ర ఆలయాలుగా భావించే టీడీపీ కార్యాలయలపై దాడులు చేశారని వివరించారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒక్క ఎకరాలో కూడా గంజాయి పడకుండా చూడాలని పేర్కొన్నారు. టెక్నాలజీ ద్వారా గంజాయి డ్రగ్స్ అరికడతామన్నారు. అందుకోసం ఇప్పటికే ఈగల్ టీమ్‌నూ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వివరించారు. అయితే గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అసాంఘిక కార్యకలాపాలతోపాటు రౌడియిజాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించని స్పష్టం చేశారు. తమ పిల్లలపై.. ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీ, **మార్చి11ఆంధ్ర ప్రగతి:**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది. ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, **మార్చి11ఆంధ్ర ప్రగతి:**
నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనలో నిజం లేదని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు.పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిథ్యం తగ్గుతుందని స్టాలిన్ అంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ స్పందించారు.నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. అభ్యంతరాలు ఉంటే స్టాలిన్‌కు ఆ అంశాలను లేవనెత్తే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు చర్చ జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందని అన్నారు. శాసన సభ లేదా లోక్ సభ ఏదైనా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య పెరగడం సహజమే అన్నారు.

## నీళ్లను ఆంధ్రాకు వదిలి తెలంగాణలో పంటలను ఎండబెడుతున్నారు

**(మొదటి పేజీ తరువాయి)** కరవును తెచ్చిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమవుతోందని ఆయన విమర్శించారు. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట ఎండిపోతుంటే ఏం చేయాలో తెలియక కొందరు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనలో ఎండాకాలంలోనూ చెరువులు నిండుగా కనిపించాయని, నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలపోతున్నాయని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోళ్లతో రైతు సంతోషంగా ఉన్నాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా రైతు భరోసా రాక, సాగునీరు ఇవ్వక, విత్తనాలు, ఎరువులు ఇవ్వక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలపై కక్ష కట్టారని ఆరోపించారు.

# రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

## అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్

**అమరావతి మార్చి11ఆంధ్ర ప్రగతి:**
రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ వెల్లడించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని.. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు.

అంశాన్ని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.
దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. కేంద్ర



ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వీరి కోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఈఆర్ పిల్లలు చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించామని చెప్పారు. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నామన్నారు. టీచర్- స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1: 15 ఉండాలన్నారు. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్‌పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సభలో మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# అంగన్‌వాడీలను మోసం చేసిన ప్రభుత్వం

## సమస్యలపై నిలదీస్తే అణచివేస్తారా? -మీడియా సమావేశంలో మండిపడ్డ షర్మిల

అమరావతి, **మార్చి11ఆంధ్ర ప్రగతి:**
అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని.. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట అని అన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని.. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని షర్మిల డిమాండ్ చేశారు. ఒగన్‌వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తక్షణం గ్రాట్యూటి చెల్లింపు హామీని అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలని, హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. విధి నిర్వహణలో అంగన్‌వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ. 20 వేలు ఇవ్వాలన్నారు. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల అన్నారు.

## దూసుకొచ్చిన మృత్యువు

కర్నూలు,**మార్చి11ఆంధ్ర ప్రగతి:**
కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదోని మండలం జాలిమంచి వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్పగళ్ గ్రామానికి చెందిన వీరన్న (25), ఆదిలక్ష్మి (20) ద్విచక్రవాహనంపై వస్తున్నారు. వీరి వెనుక కర్ణాటకకు చెందిన దేవరాజు, నాగరత్న, హేమాద్రి మరో బైక్‌పై వెళు తున్నారు. ఈ రెండు ద్విచక్రవాహనాలను



కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరన్న, ఆదిలక్ష్మి, దేవరాజు, నాగరత్న అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న హేమాద్రిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. సంఘటన స్థలాన్ని ఆదోని డీఎస్పీ పరిశీలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.ప్రమాదవార్త తెలిసిన వెంటనే మంత్రి ఫరూక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

### రోబోలను రంగంలోకి దింపిన అధికారులు

నాగర్‌కర్నూలు,**మార్చి11ఆంధ్ర ప్రగతి:**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది.శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (÷ఃఓ) కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# జగన్ పాలనలో వ్యవసాయానికి పెద్దపీట

అమరావతి**మార్చి11ఆంధ్ర ప్రగతి:**:గతంలో మా ప్రభుత్వంలో అనుసరించిన వ్యవసాయ విధానాలను నీతి ఆయోగ్ కూడా ప్రశంసించిందని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. విపత్తు వస్తే సీజన్ ముగిసేలోపు పరిహారం అందించామన్నారు. విత్తనాలు, ఎరువులు రైతుల వద్దకే తీసుకెళ్లి అందించాం.. మేం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మేలు చేశాం.. వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి సివిల్ సప్లై డిపా÷-టం÷-మెంట్ చెల్లించాల్సిన బకాయిలు 5286 కోట్ల రూపాయలు అని మాజీ మంత్రి బొత్స అన్నారు. శాసనమండలిలో వ్యవసాయ సంక్షోభంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.. గత ప్రభుత్వంలో రైతులను సకాలంలో ఆదుకున్నాం అని అన్నారు. ఇక, వైసీపీ కార్యకర్తలు ఆత్మహత్య చేసుకుంటే రైతుల పేరుతో డబ్బులు తీసుకున్నారనడం కరెక్ట్ కాదు అని ఎమ్మెల్సీ బొత్స. ఇలా మాట్లాడటం రైతులను అవమానపరచడమే.. అధికారుల దగ్గర ఆత్మహత్యలు చేసుకున్న రైతుల లెక్కలు ఉన్నాయి.. మీ హయంలో పెండింగ్ లో ఉన్న చెల్లింపులు కూడా మేం వచ్చాక చేశాం.. ఆ లెక్కలు కూడా మా దగ్గర ఉన్నాయని ఆయన చెప్పుకొచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రైతులకు మేలు జరగాలి అని బొత్స సత్యనారాయణ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రూ. 20 వేలు ఇవ్వకుండా ఇప్పుడు మాట మార్చడంపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కేంద్రం ఇచ్చే నిధులతో కలిపే అనడం కచ్చితంగా రైతును మోసం చేయడమేని వరుదు కళ్యాణి ఆక్షేపించారు. మంత్రి అచ్చెన్నాయుడి వ్యాఖ్యలు తీవ్ర నిరాశను కల్గించాయి. పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. ఇప్పుడు కేంద్ర సాయంతో కలిపి రూ. 20 వేలు అంటున్నారు. మండలి సాక్షిగా రైతుకు వెన్నుపోటు పొడిచారు. ఈ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. అన్నమో రామచంద్రా అనే పరిస్థితిని రైతుకు తీసుకొచ్చారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయం పండుగలా సాగిందన్నారు. కూటమి పాలనలో సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. గత ప్రభుత్వం పాలనలో నాణ్యమైన విత్తనాలు అందించారు. కూటమి పాలనలో నాణ్యమైన విత్తనాలే దొరకలేదు. పంటలకు గిట్టుబాటు ధర లేదు. కరువు సాయం లేదు.. క్రాప్ ఇన్సూరెన్స్ లేదు. మిర్చికి గతంలో రూ. 21 వేలకు పైగా మద్దతు ధర ఉంది. వైఎస్ జగన్ మిర్చి యార్డ్ ను సందర్శించే వరకూ ఈ ప్రభుత్వంలో కదిలిక రాలేదు. కూటమి ప్రభుత్వం చేసే సమీక్షలు రైతుకి మేలు చేయడానికా?.. కాలక్షేపానికా?' అని ప్రశ్నించారు. రూ. 8కి టమోటా కొంటామని చెప్పారు.. ఇప్పటివరకూ ఒక్క కిలో టమోటా అయినా ప్రభుత్వం కొనుగోలు చేసిందా? అని నిలదీశారు.

# పాకిస్థాన్ లో రైలు హైజాక్ !

**మార్చి11ఆంధ్ర ప్రగతి:**
పాకిస్థాన్ లో ఓ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేశారు. బలూచిస్తాన్ ను స్వతంత్ర ప్రాంతంగా గుర్తించాలన్న డిమాండ్ తో పోరాడుతున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఈ దుశ్చర్యకు పాల్పడింది. వందలాంది మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకుంది. ఈ క్రమంలో ఆరుగురు సైనికులను హతమార్చింది.
400 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై బీఎల్ఏ మిలిటెంట్లు దాడి చేశారు. రైలులోని మొత్తం 9 బోగీలను తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ మేరకు రైలును హైజాక్ చేసినట్టు బీఎల్ఏ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనకు తమదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేసింది. పాక్ భద్రతా బలగాలు ఏవైనా చర్యలకు దిగితే బందీలందరినీ చంపేస్తామని హెచ్చరించింది.
పాకిస్థాన్ లో బలూచిస్తాన్ విస్తీర్ణం పరంగా అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. దేశంలోని 44 శాతం భూభాగం ఈ రాష్ట్ర పరిధిలోకే వస్తుంది. అయితే, దేశంలోనే అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం ఇదే. ప్రపంచంలోనే అత్యంత పొడవైన డీప్ సీ పోర్టుల్లో ఒకటైన గ్వాదర్ పోర్టు బలూచిస్తాన్ లోనే ఉంది.

## జొన్నపంటకు మద్దతు ధర కల్పించాలి..!

**-వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి.**

**-నంద్యాల జిల్లా రైతుల సమస్యను వివరించిన మంత్రులు ఫరూక్, బిసి, ఎమ్మెల్యేలు బుడ్డా,గౌరు, గిత్తా, భూమా అఖిల ప్రియ.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 11:** నంద్యాల జిల్లాలో జొన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల నష్టపోతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కే. అచ్చెన్నాయుడు దృష్టికి నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు తీసుకువెళ్లారు.మంగళవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడుని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య లు కలిశారు. నంద్యాల జిల్లాలో జొన్న పంట సాగు విస్తీర్ణం విస్తారంగా ఉందని పేర్కొన్నారు. క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే చెల్లిస్తున్నారని, రూ.3400 కు మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ మంత్రిని మంత్రులు ఫరూక్,బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోరారు. జొన్న రైతులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, మంత్రులు, ఎమ్మెల్యేల ప్రతిపాదనపై మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చి సానుకూలంగా స్పందించారు.

## నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించాలి.!

**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన మంత్రులు ఎన్ ఎండీ ఫరూఖ్, బీసీ జనార్ధన్ రెడ్డి, బుడ్డ రాజశేఖర్ రెడ్డి, గౌరు చరిత, భూమా అఖిల ప్రియ, గిత్త జయసూర్య**

**-నంద్యాల జిల్లాలో ప్రస్తుతం క్వింటా జొన్నలు ధర రూ. 2400.**

**-వరి మద్దతు ధరను రూ. 3400 కు పెంచి రైతులను ఆదుకోవాలని కోరిన ప్రజాప్రతినిధులు.**

**-నంద్యాల జిల్లాలో ప్రస్తుతం క్వింటా వరి ధర రూ. 1800.**

**-మద్దతు ధరను రూ. 1800 కు పెంచి రైతులను ఆదుకోవాలని కోరిన ప్రజాప్రతినిధులు.**

**-వరి, జొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి.**



ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 11:
వరి, జొన్నపంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్న క్రమంలో.. మద్దతు ధర ప్రకటించి అన్నదాతలను ఆదుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విన్నవించడం జరిగింది. నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రిని, మంత్రులు ఎన్ ఎండీ ఫరూఖ్, బీసీ జనార్ధన్ రెడ్డి నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య కలిసి నంద్యాల జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు.
ప్రస్తుతం నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా నాయకులు తీసుకురావడం జరిగింది.. ప్రస్తుతం జిల్లాలో క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, కాబట్టి మద్దతు ధరను రూ. 3400 కు పెంచి జొన్న రైతులను ఆదుకోవాలన్నారు.. అలాగే ప్రస్తుతం జిల్లాలో క్వింటా వరి పంటకు రూ. 1200 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, గిట్టుబాటు ధరను రూ. 1800 కు పెంచి వరి పండించే రైతులను సైతం ఆదుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.
ఈ సందర్భంగా వరి, జొన్న పంటల గిట్టుబాటు ధర పెంపుపై నంద్యాల జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేయడం జరిగింది. నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటకు మద్దతు ధర పెంపుపై మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సైతం సానుకూలంగా స్పందించడం జరిగింది.

## నంద్యాల ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టవద్దు

**-సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 11:**
అన్ని కులాలు, మతాలను గౌరవించుకుంటూ సోదర భావంతో మెలుగుతూ, నంద్యాల పట్టణం, జిల్లాలో ప్రశాంత వాతావరణం ఉందని వాటిని ఎన్ డి ఏ ప్రభుత్వం లో భాగస్వామ్యం ఉన్న వారు బాధ్యతగా తీసుకొని ఉమ్మడి ప్రభుత్వం భవిష్యత్ లో కూడా రాష్ట్ర, దేశాభివృద్ధికి పాటు పడేలా సహకరించాలని, సమస్యను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం ఓ ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నిన్న కొందరు తమకు అన్యాయం జరిగిందని నిరసన తెలిపారని, తమ హక్కులను కాపాడుకునేందుకు నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే ఇతర మతస్థుల కించపరరుస్తూ, రెచ్చగొట్టే ప్రసంగాలు సమాజానికి, నంద్యాల ప్రజానికానికి మంచిది కాదని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఇతర మతస్థులను కించపరుస్తూ, రెచ్చగొట్టడాన్ని తాను అంగీకరించనన్నారు. నంద్యాలలో నిన్న జరిగిన నిరసన ర్యాలీ, వాటిలోని రెచ్చగొట్టే ప్రసంఘాలను టీడీపీ, జనసేన, బీజేపీ అధిష్టానాల దృష్టికి ఎంపీ గా తాను తీసుకెళ్లుతానని, ప్రభుత్వ పరంగా కూడా చట్టం తన పని తాను చేసుకు పోతుందని, భవిష్యత్ లో కూడా నంద్యాల ప్రజల మధ్య ఉన్న మంచి వాతావరణంను అన్ని మతాల పెద్దలను, మత, కుల సంఘాల కాపాడాలని, మత సామరస్యం అందరి బాధ్యత అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## సార్వకాలిక సార్వజనీన శ్రేయోదాయకం శ్రీమద్రామాయణం.

**-కమలాపురం నందు ప్రారంభమైన తితిదే ధార్మికకార్యక్రమాలు.**




**ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 11:** "యావత్ ప్రపంచంలో సార్వ కాలికమై, సార్వజనీనమై సర్వ జనులకు శ్రేయోమార్గాన్ని చూపించే అత్యుత్తమ గ్రంథం శ్రీమద్రామాయణం, ఆదర్శ పురుషుడు శ్రీ రామచంద్రుడు" అని తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మికోపన్యాసకులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో డోన్ మండలం కమలాపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నేటి నుంచి ఐదు రోజులపాటు కమలాపురం గ్రామంలో శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మొదటి రోజు ధార్మికోపన్యాసాలలో భాగంగా శ్రీ రామాయణం ప్రాముఖ్యత గురించి, లోకానికి ఆదర్శవంతమైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించిన రామచంద్రమూర్తి వైభవాన్ని గురించి, భార్యాభర్తల అనుబంధం, అన్నదమ్ముల అనుబంధం, పితృవాక్య పరిపాలన, సత్య ధర్మ పరాక్రమశీలత్వం మొదలైన విషయాల గురించి డాక్టర్ సురేశ్ బాబు వివరించారు. ఈకార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు నర్లా శివరామిరెడ్డి, హార్మోనిష్టు బుగ్గన తిమ్మారెడ్డి, తబలిష్టు జయరాజు, భజన మండలి సభ్యులు ఎద్దుల భాస్కర్ రెడ్డి, కె.సి. రామిరెడ్డి, కె.పి. రామిరెడ్డి, ఎద్దుల గోవింద రెడ్డి, కె.శేఖర్, పి.వెంకట రాముడు, వై శ్రీనివాస రెడ్డి, యం. రామసుబ్బారెడ్డి, పి.గోపాల్ రెడ్డి, జి.సుంకన్నతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎన్ఎండి ఫిరోజ్ కు ఆహ్వానం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 11:** ఈ నెల 16 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు భారత్ మాత టెంపుల్ నందు జరుగు వాసవి జాగృతి నవనంది క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కమిటీ సభ్యులు ఆహ్వానించడమైనది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల జాగృతి క్లబ్ గవర్నర్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, కార్యదర్శి మల్లిపెద్ది నాగరాజు, ప్రమాణ స్వీకారం చేయబోతున్న అధ్యక్షుడు కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ, కార్యదర్శి వల్లంకొండ సుబ్రహ్మణ్యం, కోశాధికారి యేలిశెట్టి రవి తేజ, కాల్వ విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి పరకామణిలో చేతివాటం ,ఉద్యోగి సస్పెన్షన్

**తిరుపతిఆంధ్ర ప్రగతి :** విరాళాలుగా భక్తులు ఇస్తున్న కానుకలను టీటీడీలో పని చేస్తున్న కొంతమంది ఉద్యోగులు పక్కదారి పట్టిస్తున్నారు. దీంతో టీటీడీకి చెడ్డపేరు వస్తోంది. తాజాగా చెన్నైలో టీటీడీ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించాడు. టీటీడీకి చెందిన ఆలయ పరకామణిలో జరిగిన చోరీ ఇప్పుడు కలకలం సృష్టిస్తోంది. ఏకంగా శ్రీవారి హుండీలోనే దొంగతనానికి సదరు ఉద్యోగి పాల్పడ్డాడు. శ్రీవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకల్లో టీటీడీ సీనియర్ ఉద్యోగి కృష్ణకుమార్ చేతివాటం చూపించాడు. విదేశీ కరెన్సీ రూపంలో స్వామివారికి భక్తులు కానుకలు అందజేశారు. ఇందులో సదరు ఉద్యోగి భారీగా అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆ కరెన్సీ లెక్కపెడుతుండగా భారీగా అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు. కరెన్సీ లెక్కింపులో భారీగా తేడాలు ఉన్నట్లు ఆలయ అధికారులు గుర్తించారు. ఘటన బయటకు రావడంతో దొంగతనానికి సంబంధించి టీటీడీ ఈవో శ్యామలరావుకు కమిటీ నివేదిక సమర్పించింది. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు కృష్ణకుమార్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. ఇటీవల శ్రీవారి దర్శన బ్లాక్ టికెట్ల దందా గుట్టురట్టయిన విషయం తెలిసిందే. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు బ్లాక్‌లో అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు. టీటీడీ ఆస్తులను భద్రంగా ఉంచాలని శ్రీవారి భక్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

**-ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక లబ్ధి.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 11:**
జిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఈఈ హరిహర గోపాల్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ,బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతోపాటు స్వయం సహాయక సంఘాల సభ్యులకు 35 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు రుణం పొందవచ్చన్నారు. ప్రజా ప్రతినిధులకు కూడా ఈ అంశాన్ని తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఎంపీడీవోలను, హౌసింగ్ ఏఈలను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి గృహాలు నిర్మించుకునే 21,910 మంది లబ్ధిదారులకు 114.24 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేందుకు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రోత్సహించాలని హౌసింగ్ ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,069 గృహాలు పూర్తిచేయాలని కేటాయించిన లక్ష్యాన్ని రోజువారి లక్ష్యంగా నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 17,347 పొజిషన్ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి సంబంధిత తహసిల్దార్లతో మాట్లాడి క్లియర్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పీఎం జన్మన్ కింద ఆత్మకూరు, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, పాణ్యంలోని చెంచుగూడేలలో 527 గృహాలు నిర్మించాల్సి ఉందని అందుకు యూనిట్ విలువ 2.29 లక్షల రూపాయలకు అదనంగా మరో లక్ష రూపాయలు అదనపు సాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు. పూర్తి చేసిన నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు జనరేట్ చేస్తే చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు.

## ఉపాధి వేతన దారుల లక్ష్యాన్ని అధిగమించండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 11:**
జాతీయ ఉపాధి హామీ పథకం కింద పెండింగ్ లో ఉన్న 9 లక్షల వేతన దారుల బడ్జెట్ లక్ష్యాన్ని అధిగమించేందుకు ఏపీడీలు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతి పై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ వెంకటసుబ్బయ్య, హౌసింగ్ ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యంలో పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షల పని దినాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఏపీడి, ఏపీఓలను ఆదేశించారు. 80 నుండి 90 రోజుల పని దినాలకు చేరువలో ఉన్న కుటుంబాలకు గుర్తించి వంద రోజులు పని దినాలు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, చాగలమర్రి, కొత్తపల్లి, రుద్రవరం, అవుక్ తదితర 9 మండలాలు లేబర్ బడ్జెట్లో వెనకబడి ఉన్నాయని లక్ష్యం మేరకు ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 100 రోజుల పని దినాల లక్ష్యంలో జిల్లా 13 స్థానంలో ఉందని కలెక్టర్ గుర్తు చేస్తూ దిగువ స్థానంలో ఉండేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. హౌసింగ్ మాండేస్ కింద రెండు లక్షల పని దినాలు చేసే ఆస్కారం ఉందన్నారు. ఆత్మకూరు, డోన్ మండలాల్లో అన్ని పారామీటర్లలో వెనుకబడి ఉన్నారని పనితీరు మెరుగుపరచుకొని లక్ష్య సాధనలో తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. పశువుల షెడ్ల నిర్మాణానికి సంబంధించి 62 శాతం పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు లబ్ధిదారులను మోటివేట్ చేయాలని ఆదేశించారు. ఫార్మ్ పాండ్స్, సోక్ పిక్ నిర్మాణాల లక్ష్యాలను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# బేడ బుడగ జంగం కులాన్ని ఎస్. టీ జాబితాలో చేర్చండి.

### -లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 11: ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వెనుకబడ్డ సంచార జాతి బేడ బుడగ జంగం కులమని కేంద్ర ప్రభుత్వం బుడగ జంగం కులాన్ని షెడ్యూల్ జాతుల జాబితాలో చేర్చి వారికీ న్యాయం చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు. మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న అత్యంత వెనుకబడిన కులం బేడ బుడగ జంగం కులం అన్నారు.కొలపైన బేదా బుదగ జంగాల గురించి ప్రస్తావించడమైనది రాష్ట్రంలో అత్యంత వెనుక చితిన అదిగారికి వరరిగిన బండగ జరిగినది. తద్వార వారికి విద్య, సంక్షేమ పథకాలు అందించి వారికీ మెరుగైన జీవనం కల్పించేందుకు కేంద్రం ఎస్. టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కూడా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు నివేదించిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుడగ జంగంకు గ్రామాల్లో నిషేధం ఉందని, గ్రామాల్లో ఎవరైనా మరణిస్తే ఆ క్రతువు కోసం గ్రామాల్లో కి వచ్చి వెళ్తుంటారని, సంచార జాతిగా, గ్రామాల్లో బుర్రకథలు చెప్పి జీవనం సాగిస్తున్నారని ఆమె వివరించారు. 1976 లో బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులంలో చేర్చడము జరిగనదని, రాష్ట్ర విభజన తర్వాత వారిని ఎస్ టీ జాబితా నుంచి తొలగించారని. అయితే 2019 – 2023 లో బుడగ జంగాలను తిరిగి షెడ్యూల్డ్ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు. అత్యంత వెనుకబడ్డ, సంచార జాతిగా ఉన్న బేడ బుడగ జంగం కులాన్ని ఎస్. టీ జాబితాలో చేర్చి వారికీ విద్య, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేలా కేంద్రప్రభుత్వం న్యాయం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు.

# పేదలకు అందని ద్రాక్షలా మారిన ప్రభుత్వ వైద్యం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 11: నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అందని ద్రాక్షలా వైద్యం మారిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు. సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ నాగరాముడు సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెర్రి స్వామి పాల్గొన్నారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా అయింది. ప్రభుత్వ హాస్పటల్ కు కొత్త డాక్టర్లు వచ్చినారు కానీ వారు నంద్యాలలో ఉండి వైద్యశాలకు రావడం లేదు వారి వారి ఊర్ల నుండి రోజు వచ్చి పోవడం వలన సమయానికి రోగులకు అందుబాటులో లేరు, అదేవిధంగా కొత్తగా వచ్చిన డాక్టర్లు పేషెంట్లు అడిగిన ప్రశ్నలకు సరిగా సమాధానం చెప్పకుండా వెట కారంతో సమాధానం చెబుతున్నారు. ఉదయం షుగర్ పేషెంట్లు ఫాస్ట్ చెకప్ కు డాక్టర్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.

నంద్యాల జిల్లా అయిన కూడా ఇంతవరకు గుండెకు సంబంధించిన డాక్టర్లు లేరు ఓపి దగ్గర పేషెంట్లు ఎక్కడి నుండో దూరప్రాంతాల నుండి వచ్చి గంటలకొద్దీ టచ్ ఫోన్లు లేక నిలుచుని ఇబ్బందులు పడుతూ బాధపడుతున్నారు. ఇలా అనేక సమస్యలు ఉన్న నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్య అధికారులు డి ఎం హెచ్ ఓ. డి సి హెచ్ ఓ. వైద్యశాల ప్రిన్సిపల్. సూప రిండెంట్ ఎందరు అధికారులు ఉన్న సమస్యలు తాండవి స్తున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పటల్ అధికారులు సమస్యలు పరిష్కరించకపోతే సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇక్కడి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడమే కాకుండా ఆందోళనలకు పిలుపు నిస్తామని అన్నారు.

# వైయస్సార్ నగర్ లోని నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 11:** ప్రధాన మంత్రి జనవికాస్ కార్యక్రమం కింద నంద్యాల నియోజకవర్గంలోని వైయస్సార్ నగర్ సమీపంలో మైనారిటీ విద్యార్థుల కోసం నిర్మాణంలో ఉన్న జూనియర్ కళాశాల మరియు హాస్టళ్ల పనులను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిధులు కేటాయించకుండా మైనారిటీలను మోసం చేయడంతో ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తక్షణమే నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభమయ్యాయన్నారు. అనంతరం నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్ ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేయాలని మైనారిటీ అధికారులకు సూచించారు. అధునాతన సౌకర్యాలతో కళాశాల, హాస్టళ్లు త్వరలో విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం విద్య మరియు మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఫిరోజ్ స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మైనారిటీ విద్యార్థులకు ప్రత్యేకంగా మరింత నాణ్యతతో కూడిన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివ నాగిరెడ్డి , బుగ్గ రాముడు, మరాఠీ సూరి, కామిని మల్లికార్జున, ఉప్పరి సురేష్ కుమార్, బద్రి శెట్టి రవి, ఇసుక చాంద్ , భాస్కర్ , కాజా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జంబులా పరమేశ్వరి దేవి బోనాల పండుగ

## మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 11:** నంద్యాల 14 వార్డు సరస్వతీ నగర్ లోని బుడగ జంగాల కాలనీ (సుద్దుల పేట) నందు గల జంబుల పరమేశ్వరి దేవి దేవస్థానంలో నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుడగ జంగాల నాయకులు ఫిరోజ్ కు ఘన స్వాగతం పలికారు. బోనాల సందర్భంగా బుడుగ జంగాల కులస్థుల ఆరాధ్య దైవం జంబుల పరమేశ్వరి దేవి దేవస్థానం నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ బేడ బుడగ జంగాల సోదరులకు జంబుల పరమేశ్వరి దేవి బోనాల పండుగ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేడ బుడుగ జంగాల సంఘ నాయకులు తమ కుల సమస్యలను ఎన్ఎండి ఫిరోజ్ గారి దృష్టికి తీసుకురావడంతో, ఆయన వాటిని సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్



ఖలీల్ , సుధాకర్, అంకాలు, బుగ్గ రాముడు, గోవింద నాయుడు , ఇసుక చాంద్, కామిని మల్లికార్జున, జమదక, ముగ్గు శంకర్, పూరి శంకర్ , సిరిగిరి సన్న , మోతి జమ్మన్న , పానేటి వెంకటేష్ , మోతి శ్రీను, ముగ్గు బాలు మరియు బేడ బుడగ జంగాల పెద్దలు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి ఎన్ఎండి ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 11:** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో మార్చి 13 వ తేదీ నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం దగ్గర ఉన్న గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి , 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి , టిడిపి నాయకులు హుస్సేన్ తో కలిసి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పోస్టర్లను రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 230 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలకు

# నిధుల మంజూరుకు ఆమోదం.

### -కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సలహా కమిటీ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 11:పార్లమెంట్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన పార్లమెంటరీ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంఘం సమావేశం జరిగిందని, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సలహా కమిటీ సభ్యురాలు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం, ఆరోగ్య పరిశోధనా విభాగం,, ఆయుష్ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన నిధుల మంజూరు నివేదికలపై పరిశీలన చేసి, వాటిని ఆమోదించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## గ్రౌండ్ ట్రూథింగ్ మరియు వేక్టోరై జషన్ ప్రక్రియను

# పకడ్బందీగా నిర్వహించండి.

### -జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 11:(ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారంసంజామల మండలం, హొత్రమాన్ దిన్నె గ్రామం లో రీసర్వే పనులు పరిశీలించి సూచనలు ఇవ్వడం జరిగింది. జరుగుతున్న రీ సర్వే పనులను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామంలో గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ పూర్తి అయినందున తదుపరి వెక్టోరైజషన్ ప్రక్రియ జరుగుతున్న తీరు నిసితంగా పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమం లో మండల తాసీల్దార్, ఐ ఓ ఎస్, గ్రామ రైతులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణకు పెద్దపీట

### అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి గొట్టిపాటి



**అమరావతి,మార్చి11ఆంధ్ర ప్రగతి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పట్టణీకరణ, బహుళ అంతస్తుల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ఎపి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను అసెంబ్లీలో గొట్టిపాటి రవి ప్రవేశ పెట్టారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రజల భద్రత చాలా కీలకమని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ఇప్పటికే కేంద్రం బిల్లు తీసుకొచ్చిందని అన్నారు. 15 రాష్ట్రాలు ఇప్పటికే లిఫ్టులు, ఎస్కలేటర్ల చట్టం అమలు చేస్తున్నాయని తెలిపారు. పూర్తి అధ్యయనం తర్వాత ఈ బిల్లును చట్టసభలో ప్రవేశ పెడతామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

-------------

# మే 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9 వ వార్షికోత్సవం

## రాయలసీమ పట్ల ఎన్డీఏ ప్రభుత్వ వివక్ష విడనాడాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 11:
రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో సమితి కార్యవర్గ సభ్యులు పట్నం రాముడు అధ్యక్షతన కార్యాచరణ సమావేశం రామకృష్ణ డిగ్రీ కళాశాల సమావేశ మందిరం, నంద్యాలలో మంగళవారం నాడు జరిగింది. రాష్ట్ర విభజన జరిగిన అనంతరం పది సంవత్సరాల కాలంలో, రాయలసీమ అన్ని రంగాల్లో మరింత వివక్షకు గురైన సందర్భంలో రాయలసీమ బాటన ఎన్డీఏ ప్రభుత్వం నిలబడుతుందన్న ఆశలను వమ్ము చేసే విధంగా బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.
రాయలసీమ సమగ్రాభివృద్ధికి పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. సిద్దేశ్వరం అలుగు తొమ్మిదో వార్షికోత్సవాన్ని మే 31న ఘనంగా నిర్వహించుకుంటూ, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూల్ లో ఏర్పాటు, సుమారు 1000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి





పనులు చేపడితే రాయలసీమలో సుమారు నాలుగున్నర లక్ష ఎకరాల ఆయకట్టు వచ్చే ఖరీఫ్ సీజన్ కు స్థిరీకరణకు చేసే అవకాశాన్ని చేపట్టాలని, ప్రాంతీయ పరిశోధనా స్థానం నుండి కలెక్టరేట్ కార్యాలయం తక్షణమే తొలగింపు తదితర రాయలసీమ అభివృద్ధికి చేపట్టాల్సిన వివిధ అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దిశగా కార్యాచరణ చేపట్టాల్సిన ఆవశ్యకతను ప్రతినిధులకు ఆయన వివరించారు. రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన వివిధ రంగాలలో విద్యా, వైద్య, ఆరోగ్య,వ్యవసాయ, సాగునీటి, ఉద్యోగ రంగాలలో జరుగుతున్న వివక్షపై ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణ పై ఒక స్పష్టమైన కార్యాచరణను ప్రతినిధుల ముందు ఆయన ఉంచారు. రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరిని తొలగించే దిశగా రెండు లక్షల మంది స్వచ్ఛందంగా సిద్దేశ్వరం అలుగు తొమ్మిదో వార్షికోత్సవంలో పాల్గొనేదిశగా చేపట్టే కార్యాచరణను విజయవంతం చేయాలని బొజ్జా పిలుపునిచ్చారు.
విశిష్ట అతిథిగా పాల్గొన్న మానవ వనరుల శిక్షకులు గజ్జల రవీందర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులను ఉద్యమంలో భాగస్వామ్యంలో అవడానికి మరియు రాయలసీమ కార్యాచరణ విజయవంతం చేయడానికి ఉన్న అనేక అవాంతరాలను తొలగించుకునే దిశగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ప్రతినిధి ఒక ఉద్యమ నాయకుడిగా ఎదగడానికి అయినా వివరించిన తీరు, అవలంబించిన పరస్పర చర్చలు ప్రతినిధులను విశిష్టంగా ఆకర్షించాయి. నంద్యాల జిల్లాలోని సుమారు 18 మండలాల ప్రతినిధులు చాలా ఉత్సాహంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సానుకూలంగా స్పందిస్తూ రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని ప్రతి ఇంటికి చేర్చే కార్యాచరణ కార్యక్రమాన్ని విధిగా చేపడుతామని పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించి మే 31 న నిర్వహించే సిద్దేశ్వరం అలుగు ప్రజాసంకు స్థాపన తొమ్మిదవ వార్షికోత్సవాన్ని విజయవంతం చేస్తామని స్పష్టమైన ప్రకటనలు చేసారు.
ఈ కార్యక్రమంలో వివిధ మండల ప్రతినిధులతో పాటుగా, రాయలసీమ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైన్ రెడ్డి వందన సమర్పణ తో కార్యక్రమం చేపట్టారు.

## పెసరవాయి, భోజనం గ్రామాలలో ఫ్యాక్షన్ పికెట్ ఆకస్మిక తనిఖీ.

### -నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద. జావళి ఆల్ఫోన్స్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మార్చి 11:
నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద. జావళి ఆల్ఫోన్స్ నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో గల బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భోజనం గ్రామంలో గల ఫ్యాక్షన్ పికెట్ ను మరియు గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెసరవాయి గ్రామం నందు గల పోలీస్ ఫ్యాక్షన్ పికెట్ ను నేడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని పరిస్థితులపై సిబ్బందిని అడిగి తెలుసుకుని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో సీసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన వారిపై నిఘా ఉంచాలని ,గ్రామంలో అల్లర్లు గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు తనకు సమాచారం అందించాలని, గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామ పరిస్థితులను అంచనా వేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## నంద్యాల ఈ ఎస్ ఐ డిస్పెన్సరీ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఆఫ్ గ్రేడ్ చేయండి.

### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 11:
నంద్యాల జిల్లా కేంద్రంలో ఉన్న ఈ ఎస్ ఐ డిస్పెన్సరీ ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రిగా ఆఫ్ గ్రేడ్ చేయాలని కోరుతూ మంగళవారం ఢిల్లీలోని కేంద్ర శ్రమ, ఉపాధి మంత్రి మాన్‌సుఖ్ మాండవీయ వారి కార్యాలయంలో నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి కేంద్ర మంత్రితో మాట్లాడుతూ నంద్యాల ఈఎస్ఐ డిస్పెన్సరీని 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. నంద్యాల జిల్లాలో సుమారు 3.75 లక్షల మంది కార్మికులు ఉన్నారని, వీరిలో చాలా మంది నిర్మాణ, వ్యవసాయ, తయారీ పరిశ్రమలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, ప్రస్తుతం నంద్యాలలో ఒక ఈఎస్ఐ డిస్పెన్సరీ మాత్రమే ఉందని , ఇది కార్మికుల వైద్య అవసరాలను తీర్చడానికి సరిపోవడం లేదన్నారు . నంద్యాలలో ఉన్న ప్రస్తుత ఈఎస్ఐ డిస్పెన్సరీని పూర్తిస్థాయి 100-పడకల ఈఎస్ఐ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం అత్యవసరమని, దీనివల్ల వేలాది కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, అత్యవసర చికిత్సలు, ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర మంత్రి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు.

## మహిళల హక్కుల కోసం ఉద్యమించాలి

### -సీఐటీయూ,యూటీఎఫ్,ఐద్వా డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 11:
దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను లైంగిక వేధింపులు పై మహిళలంతా ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కాలేజ్ లోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సమావేశం కు ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ జిల్లా నాయకురాలు శాంతి ప్రియ సిఐటియు మహిళా సంఘం నాయకురాలు నాగమణి, రమణకుమారి లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మార్చి 8 వచ్చిందంటే ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మహిళల గురించి మహిళా సాధికారిక గురించి పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు మహిళా దినోత్సవం అంటే శ్రామికమహిళలు పోరాడి సాధించుకున్నటువంటి హక్కుల జాగృతి దినోత్సవం అని గుర్తించడం లేదు 1908 లో న్యూయార్క్ నగరంలో శ్రామికమహిళలు లైంగిక సమానత్వం కోసం సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం చేసినతిరుగుబాటు యూరప్ మొత్తం విస్తరించి మహిళలను




చైతన్యపరిచింది మనదేశంలో అనేక సంవత్సరాలుగా మహిళలు లైంగిక సామాజిక ఆర్థిక దోపిడీకి గురవుతున్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో కల్పించబడ్డమహిళల హక్కుల పైన దాడి చేస్తుంది మహిళా హక్కుల గురించి మాట్లాడుతున్న కూటమి ప్రభుత్వం అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం కార్యకర్తలు శ్రామిక మహిళలు వారి సమస్యలు పరిష్కరించాలని పని ప్రదేశాలను రక్షణ కల్పించాలని సామాజిక భద్రత కల్పించాలని ఉద్యమాలు చేస్తు ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోకపోగా ఆ పోరాటాలను పోలీసు నిర్బంధాలతో అణిచివేస్తుందని ఆరోపించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోరాట స్ఫూర్తిగా మహిళలు మరింత చైతన్యవంతంతో తమ హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాత సావిత్రి సుశీలమ్మ విజయరాణి వెంకటలక్ష్మి రాణి తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## వాలంటీర్లను వాడుకొని వదిలేసింది జగనే

### : నాదెండ్ల మనోహర్

**అమరావతిమార్చి11ఆంధ్ర ప్రగతి:**
వైసీపీ నాయకులకు పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎక్కడా పారదర్శకత పాటించ లేదని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గత ఐదేళ్ల యువత, విద్యార్థులను మోసం చేసి ఇప్పుడు యువత పోరు అంటూ కార్యక్రమాలు చేపట్టడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. వైసీపీ నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్లే ఈ రోజు యువత, విద్యార్థులకు ఈ దుస్థితి తలెత్తిందని అన్నారు. ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఎదురైనా ఎన్నికల వాగ్దానాలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.
మంగళవారం కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ, వ్యవస్థలను జేబు సంస్థలుగా మార్చేసి వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రజలను దగా చేశారని మండిపడ్డారు. యువత, విద్యార్థులను మోసం చేసి ఇప్పుడు పోరాటం చేస్తామని మాట్లాడటానికి సిగ్గుండారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తమను మోసం చేసిందని యువత నమ్మినందు వల్లే కాబట్టే సార్వత్రిక ఎన్నికల్లో, మొన్న జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పారని అన్నారు. వైసీపీ వాళ్లవి దగా పోరాటాలని వ్యాఖ్యానించారు. 44 లక్షల ఉద్యోగాలు



ఇచ్చామని వైసీపీ అధినేత గొప్పలు చెప్పుకున్నారని, వాళ్ళు ఇచ్చామని చెప్పుకొనే ఉద్యోగాల్లో వాలంటీర్లు కూడా ఉన్నారని ఎద్దేవా చేశారు. వాళ్లకు గత ప్రభుత్వంలోనే గడువు ముగిసినా పొడిగించేందుకు ఎటువంటి జీవో జారీ చేయలేదని, జీవో ఇవ్వకుండానే ఎన్నికలకు వెళ్లి జగన్ వాలంటీర్లను దగా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాగానే అన్ని నివేదికలు తెప్పించుకుని చూస్తే వాళ్ల గడువు తీరిందని తేలిందని వెల్లడించారు. జగన్ ఎన్నికలకు ముందు ఎప్పుడు మాట్లాడినా వాలంటీర్లకు జీతాలు పెంచుతామని చెప్పాడు తప్ప, వాళ్ల అగ్రిమెంట్ రెన్యువల్ చేస్తామని మాత్రం చెప్పలేదని గుర్తు చేశారు. వాలంటీర్లను రాజకీయంగా వాడుకొని మోసం చేసింది జగనే అని ఆయన ఆరోపించారు. వైసీపీ పాలనలో ఏ వర్గాలైతే మోసానికి గురయ్యాయో వాళ్లందరికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**ఆవిర్భావ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు**
పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా నిర్వహిస్తోన్న పార్టీ ఆవిర్భావ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ రోజు లాజిస్టిక్స్ కమిటీ, మెడికల్ కమిటీలతో సమావేశాలు నిర్వహించామని, పార్కింగ్ ప్రదేశాల్లోనూ, సభా ప్రాంగణంలో సెక్యూరిటీ ఏర్పాట్లపై సమీక్షించామని అన్నారు. 14 అంబులెన్సులు, 7 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర చికిత్స సేవలు అందించడానికి స్థానిక అపోలో ఆసుపత్రి యాజమాన్యం ముందుకు వచ్చిందని తెలిపారు.
ఐదు పార్కింగ్ జోన్స్ ఏర్పాటు చేశామని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్దేశిత ప్రదేశాల్లో పార్కింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మన భాష, యాస, సంస్కృతి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అంచెలంచెలుగా జనసేన ఎదిగిన తీరు, దేశ రాజకీయాల్లో ఓ సరికొత్త చరిత్రను లిఖించిన ప్రయాణాన్ని దృశ్య రూపంలో చూపించబోతున్నామని ఆయన అన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఈ సభలో సామాన్యులకు మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తున్నామని వెల్లడించారు. సామాజిక అంశాలపై విద్యార్థులు, రైతులు, మహిళలు, మత్స్యకార సోదరులు మాట్లాడతారన్నారు. ప్రతి ఒక్కరు సభ తిలకించేలా, ఎక్కడా తోపులాటలకు తావులేకుండా సభా ప్రాంగణం నుంచి హైవే వరకు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశామని చెప్పారు.

## మంగళగిరి ఎకో పార్కులో ఇక ప్రవేశం రుసుం ఉండదు :లోకేశ్

**అమరావతి,మార్చి11ఆంధ్ర ప్రగతి:**
మంగళగిరి వాసులకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెప్పారు. ఎకో పార్కులో ఉదయం నడకకు వచ్చే వాకర్లకు ఇక ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ఎన్నికల సమయంలో వాకర్స్ మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు, ఎకో పార్కులో ప్రవేశ రుసుం ఎత్తివేస్తున్నట్టు నారా లోకేశ్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. “ఎకో పార్కులో ప్రవేశ రుసుము తొలగించాల్సిందిగా వాకర్స్ మిత్రులు ఎన్నికల సమయంలో నన్ను కోరగా, మాట



ఇచ్చాను. ఈ విషయమై ఇటీవల అటవీ అధికారులతో మాట్లాడాను. అయితే ఫారెస్టు శాఖ పార్కుల్లో రుసుం వసూలు కేవలం నిర్వహణ కోసమేనని, రాష్ట్ర వ్యాప్త పాలసీలో భాగమైనందున తొలగించడం వీలుకాదని చెప్పారు. అయితే, వాకర్స్ మిత్రులకు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళగిరి ఎకో పార్కులో మార్నింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5 లక్షల రూపాయలను నా వ్యక్తిగత నిధుల నుంచి చెల్లించాను. ఇకపై మంగళగిరి ప్రాంత వాసులు ఎటువంటి రుసుం లేకుండా ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఎకో పార్కులో నడక సాగించవచ్చు” అని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి



**రాజధాని నిర్మాణం కోసం వివిధ మార్గాల ద్వారా నిధులు**

**గతంలో 30వేల ఎకరాలు కావాలన్న జగన్ అమరవాతిని నిర్లక్ష్యం చేశారు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి నారాయణ వెల్లడి**

అమరావతి, **మార్చి11ఆంధ్ర ప్రగతి:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై పురపాలకశాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 64,721 కోట్లు ఖర్చవుతుందని.. వచ్చే మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాజీ సీఎం జగన్.. ఆ తర్వాత ప్లేట్ ఫిరాయించారని ఎద్దేవా చేశారు. రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు, భూములు అమ్మడం, లీజుల ద్వారా నిధులు సేకరిస్తామని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్ ఫ్రాస్టక్చర్,ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నామని.. బహుళ పక్ష ఏజెన్సీలు, బ్యాంకుల నుండి లోన్?లు, కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటులను పొందడం ద్వారా నిధుల సేకరిస్తున్నామని తెలిపారు. రైతులకు అభివృద్ధి చేసిన ఎ÷–లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.2019–24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ పక్రియలో జాప్యం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు భూమిని రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని.. ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని సీఎం ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేశారని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని వివరణ ఇచ్చారు.కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుంది. హడ్కో నుంచి రూ.11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుంది. కేంద్రం గ్రాంట్ కింద మరో రూ.1560 కోట్లు ఇస్తుంది. అమరావతి లోపల భూములు అమ్మడం, లీజు ద్వారా అలాగే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్?లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో వెల్లడించారు. అమరావతిలో 106 ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్దంగా ఉన్నాయని చెప్పారు. టెండర్ల పక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తాం.. ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో.. మిగతావి రెండేళ్లు, అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. కానీ ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని ఏర్పాటు చేయలేదు మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాజధానికి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారు. శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ –5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారని మండిపడ్డారు. వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నాం.. వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామని స్పష్టం చేశారు. గత అయిదేళ్ల పరిణామాల వల్ల కొందరు వెనెక్కి వెళ్లారని తెలిపారు. 31 ఆర్గనైజేషన్‌లకు 629.3 ఎకరాలకు అంగీకారం తెలిపామన్నారు. 13 సంస్థలకు ఇచ్చిన భూములు రద్దు చేశామన్నారు. 1280 ఎల్పీఎస్ రోడ్లకు టెండర్లు పిలిచామన్నారు. కొండవీటి వాగు, వాగు గ్రావిటీ కెనాల్‌లకు టెండర్లు పిలిచామన్నారు. మొత్తం 73 వర్కులకు రూ.64,721 కోట్లు ఎస్టిమేషన్ వేశామని... వీటిలో 62 పనులను టెండర్లు అయిపోయాయని చెప్పారు. గత ముఖ్యమంత్రి 50 వేల మందికి సెంటు లెక్కన ఇచ్చారన్నారు. వారికి ప్రత్యామ్నాయ స్థలం ఇచ్చి ఆ భూమిని కూడా తీసుకుంటామని మంత్రి నారాయణ సభలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం అరాచక పాలనలో అమరావతి నిర్వీర్యం ఒక భాగమని సుజనాచౌదరి అన్నారు. భారత రాజ్యాంగాన్ని గత ప్రభుత్వం తుంగలోతొక్కిందని ఫైర్ అయ్యారు. ఇదే అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాపిటల్‌ను సెలెక్ట్ చేశారని.. రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో తెలంగాణకు హైదరాబాద్‌ను.. ఏపీకి ఎలె÷–టకెడ్ గవర్నమెంట్ క్యాపిటల్‌ను నిర్ణయించుకోవచ్చని చెప్పారన్నారు. క్యాపిటల్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశామన్నారు. ఈ క్యాపిటల్ విషయంలో జగన్ చేసిన అరాచకానికి ఎవరు బాధ్యులో కూడా తేల్చాలన్నారు. అసలు క్యాపిటల్ విషయంలో చట్టాన్ని మార్చాలంటే లీగల్, ౧÷నాన్స్ క్లియరెన్స్ ఎవరు ఇచ్చారని... క్యాబినెట్‌కు ఎవరు పెట్టారని అడిగారు. కోట్లాది రూపాయలు లాయర్లకు ఈ విషయంలో ఎవరు ఖర్చుపెట్టారని ప్రశ్నించారు. అమరావతి విషయంలో కాస్తా ఎమోషన్ అయ్యి న్యాయవాదులతో ఇక్కడ అన్యాయం జరుగుతోంది అని చెప్పానని.. మూడు పంటలు వచ్చే భూమిని సీఎం చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో రైతులు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా అమరావతి రైతులు పోరాడేటప్పుడు ఒక అంగుళం కూడా కదిలించలేరని చెప్పానని తెలిపారు. నాకు 600 ఎకరాలు ఉన్నాయని నోటీసు ఇచ్చారు. అయితే నాకు, నా కుటుంబానికి ఇక్కడ అంగుళం కూడా లేదు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయానికి కారణం ఎవ్వరో తెల్చాలి' అని కోరారు. సీఆర్డీఏ చట్టంలో చేయాల్సిన పనులు చేశారా లేదా ... రాజ్యాంగాన్ని వయలేట్ చేశారన్నారు. రైతులను పెయిడ్ ఆర్టిస్టులు అని హింసించారని.. అలాంటి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. 2013 రివైజ్డ్ ల్యాండ్ అక్విజేషన్ కోసం కొన్ని వేల కోట్లు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. అందుకే రైతులకు న్యాయం చేయాలంటే సీఆర్డీఏ చట్టాన్ని, రేరా చట్టం పరిధిలోకి తేవాలన్నారు. నాన్ రివెన్యూ ఇన్కం వస్తే తప్ప రాష్ట్రం ముందుకు వెళ్లలేదని...హ్యాబిటేషన్‌ను పెంచి యుటిలైజేషన్ పెంచకపోతే ఎలా అని ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రశ్నించారు.

## పాండవగల్లు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .





కర్నూలు **మార్చి11ఆంధ్ర ప్రగతి:** కర్నూలు జిల్లా, ఆదోని మండలం , పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ పరిధిలోని పాండవగల్లు గ్రామం జాలీమంచి క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని చేరుకుని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం పరిశీలించారు.రెండు బైక్ లను కర్ణాటక ఆర్టీసీ KA 37 F 0711 నెంబర్ గల బస్సు ఢీ కొన్నది.ఈ ప్రమాద ఘటన స్థలంలో నలుగురు మృతి చెందారు.చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. ఆదోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు మృత దేహాలను తరలించారు.

ప్రమాద కారణాల పై జిల్లా ఎస్పీ గారు ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవలసిన



చర్యల పై పోలీసు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు పాటించాలన్నారు.

వాహనాలు నడిపే సమయంలో సురక్షితంగా , క్షేమంగా గమ్యాలను చేరుకోవాలని తెలిపారు.

జరిగిన విషయం.ఐదుగురు రెండు వేర్వేరు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్నారు.పాండవగల్లు గ్రామం వద్ద రెండు బైక్ లను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఘటనాస్థలిలో నలుగురు, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు.

1) ఒక బైక్ పై కుప్పగల్ నుంచి ఆదోని వస్తున్న దంపతులు ... ఈరన్న ( 25), ఆదిలక్ష్మి.(20)

2) మరో బైక్ పై వెళుతున్న కర్ణాటక రాష్ట్రం, మాన్వికి చెందిన ముగ్గురు వ్యక్తులు... దంపతులు హేమాద్రి (40) నాగరత్న(35), కుమారుడు దేవరాజు(22)

జిల్లా ఎస్పీ గారితో పాటు ప్రమాద సంఘటన స్థల పరిశీలనలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని రూరల్ సిఐ నల్లప్ప, పెద్ద తుంబళం ఎస్సై మహేష్ కుమార్ పాల్గొన్నారు

## పిఎం కిసాన్ సమ్మాన్ నిధిలో రైతులకు అవకాశం: ప్రభుత్వం




**న్యూఢిల్లీ:** అర్హులైన రైతులందరికీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద వార్షికంగా రూ. 6000 నగదు ప్రయోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో తెలిపారు. ఇప్పటికీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధిలో చేరని రైతులను కూడా దీనిలో చేర్చబోతున్నారు. ఈ పథకంలో చేరేందుకు అర్హులైన రైతులందరిని గుర్తించి కేంద్రానికి సహకరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను కోరా రు. 'ఒకవేళ ఎవరైనా చేరనట్లయితే వారిని పి ఎం కిసాన్ నిధిలో చేర్చడానికి మాకు సహకరించండి. అలాంటి రైతులకు గత వాయిదాలు అందేలా చూస్తాం' అని చౌహాన్ ప్రశ్నోత్తర సమమయంలో తెలిపారు.అర్హులయిన రైతులందరూ పిఎంకిసాన్ పోర్టల్‌కు వెళ్లి తమను తా ము రిజిష్టర్ చేయించుకోవాలని, ఈకెవైసి చేయించుకోవాలని ఆయన కోరారు. రూ. 2000 చొప్పున మూడు వాయిదాలు రైతు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తామని కూడా ఆయన వివరించారు. రైతుల సంక్షేమానికి ప్రధాని కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని తమిళనాడుకు సంబంధించిన ఓ ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు. ' వ్యవసాయ మంత్రిత్వ శాఖ, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ విషయమై నేను రెండుసార్లు తమిళనాడుకు వెళ్లాను.కానీ అక్కడ ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వచ్చి నన్ను కలువలేదు' అన్నారు. 'తమిళనాడు ప్రజలను గౌరవిస్తాం. వారికి సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాం. 2018 డిసెంబర్ 1 నుంచి పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పనిచేస్తోంది. ఈ పథకం కింద భూకమతాలు ఉన్న కుటుంబాలకు సంవత్సరానికి మూడు వాయిదాల్లో మొత్తం రూ. 6000 చెల్లిస్తాం' అని తెలిపారు

## జనాభా పెరుగుదల ప్రస్తుత ఆవశ్యకత

**సాధారణ కాన్పులు పెరగాల్సి ఉంది**

**సిజేరియన్లు తగ్గేలా చర్యలు తీసుకోవాలి**

**జనాభా పెరుగుదల అన్న లక్ష్యంతో**

**ముందుకు వెళుతున్నాం**

**సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ**



అమరావతి,**మార్చి11ఆంధ్ర ప్రగతి:** జనాభా తగ్గడం వల్ల ఎంపీ సీట్లు తగ్గుతాయనే భావన ఉంది. నేనలా ఆలోచించటం లేదు. మనకు దేశం ముఖ్యం.. తర్వాతే రాష్ట్రం. దక్షిణాది రాష్ట్రాలు మేల్కొనాల్సిన సమయం వచ్చింది. జనాభా పెరుగుదల గురించి ఆలోచించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో 'పాపులేషన్ డైనమిక్ డెవలప్‌మెంట్' సదస్సు జరిగింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... సాధారణ ప్రసవాలు పెరగాలి, సిజేరియన్లు తగ్గాలన్నారు. రెండు జీతాలు, ఒక్క సంతానం చాలని చాలా మంది అనుకుంటున్నారు. జనాభా పెరుగుదలపై నిశ్శబ్దం వీడాలి, చర్చ జరగాలన్నారు. ప్రభుత్వం కూడా జనాభా పెరుగుదలకు చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రసూతి సెలవులు ఎన్ని కాన్పులకైనా ఇస్తామని సీఎం ప్రకటించారు. మన కుటుంబ వ్యవస్థ ప్రపంచంలోనే అద్భుతం. జనాభా పెంచాలనే ప్రతిపాదనతో ఇప్పుడు ముందుకెళ్తున్నాం. తెలుగువారు ప్రపంచంలో అన్ని చోట్లా కీలకంగా పనిచేస్తున్నారు. కీలక రంగాల్లో అగ్రగామిగా ఉన్నారు. జపాన్, జర్మనీ.. భారతీయుల కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రపంచంలోని ప్రతి కంపెనీని భారతీయులే నడపాలని కోరుకుంటున్నా. తెలంగాణకు అధిక ఆదాయం రావటానికి అప్పట్లో తెదేపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణం అని పునరుద్ఘాటించారు. నిత్య విద్యార్థిని, నిరంతరం నేర్చుకోవటం నాకు ఇష్టం. నీటి లభ్యత , ఆహారం ఉత్పత్తి పెరగకుండా జనాభా పెరిగితే ఇబ్బందులు వస్తాయి. అందుకే జనాభా నిర్వహణ గురించి ఇప్పుడు చర్చ చేస్తున్నాం. అప్పట్లో జనాభా తగ్గుదల గురించి గట్టిగా పని చేశా. 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు జనాభా పెరుగుదల గురించి మాట్లాడాల్సి వచ్చింది.

రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చేలా అమరావతి నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రధానిమోదీ వికసిత్ భారత్, నేను విజన్ 2047 అంటున్నాం. ఐదేళ్లుగా రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. అమరావతి నిర్మాణం కొనసాగి ఉంటే ఈపాటికి ఇక్కడ రూపురేఖలు మారిపోయేవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయి. రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చేలా అమరావతి నిర్మాణం జరగబోతోంది. ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ విస్తరణకు అవసరమైన భూమి, నీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. అంకుర కేంద్రం ఏర్పాటు చేయాలని ఎస్‌ఆర్‌ఎంను కోరా. ఉద్యోగాలు చేసే వారిని కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిని తయారు చేయాలని సూచించా. రాష్ట్రంలో ఇప్పుడు 2.58 లక్షల తలసరి ఆదాయం మాత్రమే ఉంది. 2047 కల్లా ప్రజల తలసరి ఆదాయం రూ.58 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని చంద్రబాబు వివరించారు. పది సూత్రాల ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. పేదరికం లేని సమాజం కోసమే పీ4 విధానం. పేదలను పైకి తెచ్చేందుకు ప్రభుత్వాలు చేసే పనులతో పాటు మీరు కూడా సహకరించాలి. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో సంపద పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలి. ఉద్యోగాల కల్పన చాలా ముఖ్యం. హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం. పని విధానంలో మార్పులు రావాలి. ఉత్పాదకత పెరిగేలా, ఫలితాలు ఉండేలా పని చేయాలి. చదువుకున్న మహిళలు ఇంటి నుంచే పని చేసేలా ప్రణాళికలు. మగ వారికంటే మహిళలు బాగా పని చేయగలుగుతారు. ఐటి ఉద్యోగుల్లో మహిళలు మగవారి కంటే ఎక్కువ జీతాలు పొందుతున్నారు. సాంకేతికత సాయంతో వ్యవసాయం చేయాలి. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఇంధన రంగంలో అగ్రగామిగా ఎదగాలి. అమరావతి మొత్తం సోలార్ ఎనర్జీ సరఫరా ఉండేలా చూస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించుకునేలా చర్యలు తీసుకుంటాం. అన్ని రంగాలకు క్వాంటం కంప్యూటింగ్ అనుసంధానం చేస్తామని చంద్రబాబు వివరించారు.

## కాశ్మీర్‌లో రెండు తీవ్రవాద సంస్థలపై నిషేధం

### ఉత్తర్వులు జారీచేసిన కేంద్రహోంశాఖ

న్యూఢిల్లీ,**మార్చి11ఆంధ్ర ప్రగతి:** జమ్మూ కశ్మీర్ కేంద్రంగా పనిచేస్తున్న రెండు సంస్థలపై కేంద్ర హోంశాఖ కొరడా ఝులిపించింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆ రెండు సంస్థలపై ఐదేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్టు వేర్వేరు ప్రకటనల్లో తెలిపింది. అవామీ యాక్షన్ కమిటీ , జమ్మూకశ్మీర్ ఇత్తిహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎం) సంస్థలను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద నిషేధిత సంస్థలుగా ప్రకటిస్తున్నట్టు పేర్కొంది. అవామీ యాక్షన్ కమిటీకి ఉమర్ ఫరూక్ సారథ్యం వహిస్తుండగా, జేకేఐఎంకు మసూర్ అబ్బాస్ సారథ్యం వహిస్తున్నారు. ఏఏసీ, జేకేఐఎంలు జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ భారత వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నాయని ఎంహెచ్ఏ అధికారిక ప్రకటనలో పేర్కొంది. సాయుధ చొరబాట్లు, అంశాంతి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా అశాంతి రెచ్చగొడుతున్నట్టు తెలిపింది. జాతి వ్యతిరేక ప్రసంగాల చేయడం, హింసను ప్రేరేపించడం, రాళ్లు రువ్వడం వంటి ఘనటనల్లో ఉమర్ ఫరూక్, ఇతర సభ్యుల ప్రేమయంపై అనేక కేసులు నమోదుకావడాన్ని ప్రస్తావించింది. మసూర్ అబ్బాస్ నేతృత్వంలోని జేకేఐఎం జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ, భారత వ్యత్రిరేక ప్రచారం, ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇస్తోందని తెలిపింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల కోసం ఆ సంస్థ సభ్యులు నిధులు సేకరిస్తున్నటు పేర్కొంది. ఆయా కారణాల దృష్ట్యా 1967 చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద రెండు సంస్థలపైన ఐదేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్టు ఎంహెచ్ఏ స్పష్టం చేసింది.

## టిటిడి అన్నప్రసాద ట్రస్ట్‌కు భారీ స్పందన

### 2200 కోట్లు దాటిన విరాళాల మొత్తం

తిరుమల,**మార్చి11ఆంధ్ర ప్రగతి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు రూ.2,200 కోట్లు దాటాయని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. 1985లో తిరుమలలో అన్నదాన పథకాన్ని నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రారంభించారు. 2014లో శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్ట్‌గా తితిదే పేరు మార్చింది. నాడు 2వేల మందితో ప్రారంభమై .. ప్రస్తుతం రోజుకు లక్ష మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసే స్థాయికి ట్రస్ట్ అభివృద్ధి చెందింది.ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాదాపు 9.7లక్షల మంది దాతలు ఉన్నారు. వీరిలో రూ.కోటి.. అంతకంటే ఎక్కువ మొత్తం విరాళాలు ఇచ్చిన దాతల సంఖ్య 139. తిరుమలలో ఒక్క రోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలు. కాగా.. ఇప్పటి వరకు 249 మంది దాతలు రూ.44లక్షల చొప్పున విరాళం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరుమలలో అన్న ప్రసాదంపై తితిదే ప్రత్యేక దృష్టి సారించింది. భక్తులకు మరింత రుచిగా, శుచిగా అన్న ప్రసాదం వితరణ చేస్తున్నాం. భోజనం మెనూలో వడలను కూడా వడ్డిస్తున్నారు. తితిదే అందిస్తోన్న అన్నప్రసాదంపై భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని బీఆర్ నాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# అతను లేకపోతే భారత్ గేమ్ మరోలా ఉండేది: అశ్విన్





12 సంవత్సరాల కలను సాకారం చేస్తూ.. ఈ ఏడాది జరిగిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ జట్టు అందుకుంది. టోర్నమెంట్ మొత్తంలో అత్యద్భుత ప్రదర్శన కనబరుస్తూ.. ఛాంపియన్‌గా నిలిచింది. ఈ విజయంలో జట్టులో ఉన్న ప్రతీ ఆటగాడు కీలక పాత్ర పోషించాడు. అయితే టీం ఇండియా మాజీ స్పిన్నర్ అశ్విన్ మాత్రం ఓ ఆటగాడిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆ ఆటగాడు లేకుంటే భారత్ పరిస్థితి మరోలా ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు. అతను మరెవరో కాదు.. యువ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి. 'ఈ సిరీస్‌లో వరుణ్ ఆడిన మ్యాచ్‌లు తక్కువే అయినా.. ప్రభావం మాత్రం గట్టిగా చూపించాడు. అతను లేకపోతే.. భారత్ పరిస్థితి మరోలా ఉండేది. నేను జడ్జినైతే.. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును వరుణ్‌కే ఇచ్చేవాడిని" అని అశ్విన్ పేర్కొన్నారు. ఇక న్యూజిలాండ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో వరుణ్ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత ఆసీస్‌తో జరిగిన సెమీస్‌లోనూ అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇక న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసి.. జట్టు విజయంలో తన వొంతు సహాయం అందించాడు.

# దుబాయ్ నుంచి సైలెంట్‌గా ఇళ్లకు.. నో సెలబ్రేషన్స్..





చాంపియన్స్ ట్రోఫీ-2025 సంబురాలు ముగియడంతో దుబాయ్‌ను వీడారు భారత ఆటగాళ్లు. అక్కడి నుంచి స్వదేశానికి పయనమై.. నేరుగా ఇళ్లకు వెళ్లిపోయారు. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ తదితరులు ఎయిర్‌పోర్ట్‌లో హల్‌చల్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఇది అభిమానులు హర్ట్ చేస్తోంది. కప్పు గెలవడం డబుల్ హ్యాపీనెస్ పంచినా.. స్వదేశంలో బస్ పరేడ్, ఇతర సెలబ్రేషన్స్ ఏవీ లేకుండా సైలెంట్‌గా ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లిపోవడం ఏంటని అంతా షాక్ అవుతున్నారు.గతేడాది భారత జట్టు టీ20 ప్రపంచ కప్-2024ను ఒడిసిపట్టింది. ఫైనల్‌లో సౌతాఫ్రికాను ఓడించి జగజ్జేతగా అవతరించింది. దీంతో స్వదేశంలో టీమిండియాకు గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ట్రోఫీతో తొలుత ప్రధాని మోడీని కలసిన రోహిత్ అండ్ కో ఆ తర్వాత ముంబైలో నిర్వహించిన బస్ పరేడ్‌లో పాల్గొని అభిమానుల్లో మరింత జోష్ నింపారు. అనంతరం వాంఖడే స్టేడియంలో డ్యాన్సులు చేస్తూ భారీగా సెలబ్రేట్ చేసుకున్నారు. కానీ ఈసారి చాంపియన్స్ ట్రోఫీ సొంతమైనా.. దుబాయ్ నుంచి అందరూ తమ ఇళ్లకు వెళ్లిపోయారు. దీంతో బీసీసీఐదే తప్పు అని.. బోర్డు ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఇలా జరిగిందనే విమర్శలు వస్తున్నాయి. అయితే ఇందులో బోర్డు మిస్టేక్ ఏమీ లేదని తెలుస్తోంది. ఎక్కువ సమయం లేకపోవడం వల్లే సెలబ్రేషన్స్ నిర్వహించొద్దని బీసీసీఐ డిసైడ్ అయిందని సమాచారం.

స్వదేశంలో భారీగా సెలబ్రేషన్స్ నిర్వహించాలని.. అభిమానులతో కప్పు సంబురాలు జరుపుకోవాలని బీసీసీఐ తొలుత భావించిందట. అయితే ఐపీఎల్-2025 మొదలవడానికి అట్టే సమయం లేదు. కొత్త సీజన్‌కు ఇంకో వారం కంటే ఎక్కువ టైమ్ లేదు. ఆల్రెడీ అన్ని ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ సెషన్స్ స్టార్ట్ చేసేశాయి. దీంతో నిన్న మొన్నటి వరకు వరుస మ్యాచులు, ఒత్తిడితో అలసిపోయిన భారత స్టార్లకు తగినంత రెస్ట్ అవసరమని బోర్డు పెద్దలు అనుకున్నారట. విరామం తర్వాత ఆయా ఫ్రాంచైజీల్లో జాయిన్ అయి.. తిరిగి క్యాష్ రిచ్ లీగ్ ఆరంభానికి వాళ్లు ఫిట్‌గా, ఎనర్జిటిక్‌గా ఉండాలనే ఉద్దేశంతోనే సంబురాలకు దూరంగా ఉండాలని నిర్ణయించారట.

# ఆడుకుందాం రండి...

## ఎమ్మెల్యేలను క్రీడా పోటీలకు ఆహ్వానించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## ఈ నెల 18, 19, 20 తేదీల్లో ఎమ్మెల్యేలకు పోటీలు

## విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

రండి... క్రీడా పోటీల్లో పాల్గొనండి అంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. నిత్యం ప్రజాసేవలో తలమునకలయ్యే రాజకీయ నేతలకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ పోటీలు మార్చి 18 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు రిలీఫ్ కలిగించడంలో ఎంతో సహాయపడతాయని, అందుకే ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యేలందరినీ కోరానని అయ్యన్న పాత్రుడు వెల్లడించారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించానని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని వివరించారు.



# భారత్‌లో ఏఐ నిపుణులకు భారీ కొరత

న్యూఢిల్లీ: ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) నిపుణుల హబ్‌గా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని బెయిన్ అండ్ కంపెనీ తాజా నివేదిక పేర్కొంది. కానీ, దేశంలో ఏఐ నిపుణుల కొరత పెరుగుతోందని, ఈ రంగంలో భారత పురోగతికి ఇది అవరోధంగా మారవచ్చని అభిప్రాయపడింది. 2027 నాటికి భారత ఏఐ రంగం 10 లక్షలకు పైగా నిపుణుల కొరతను ఎదుర్కొనవచ్చని అంచనా వేసింది. ఏఐ నిపుణులకు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్ తన కార్మిక శక్తికి ఈ నైపుణ్యంలో శిక్షణ అందించాల్సిన తక్షణావసరాన్ని బెయిన్ అండ్ కంపెనీ నివేదిక నొక్కి చెప్పింది. మరో రెండేళ్లలో ఏఐ ఉద్యోగావకాశాలు నిపుణుల లభ్యతతో పోలిస్తే 1.5-2 రెట్ల స్థాయిలో ఉండవచ్చని అంటోంది. ఇది సవాలుతో పాటు అవకాశం కూడా. ప్రస్తుత సాంకేతిక నిపుణులకు ఏఐలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ లోటును భర్తీ చేసుకోవచ్చని బెయిన్ అండ్ కంపెనీ భారత పార్ట్‌నర్ సైకత్ బెనర్జీ అన్నారు. 2027 నాటికి భారత ఏఐ రంగంలో ఉద్యోగావకాశాలు 23 లక్షలు దాటవచ్చని.. అప్పటికి ఏఐ నిపుణుల లభ్యత మాత్రం 12 లక్షలకు పెరగవచ్చని, ఈ నేపథ్యంలో మరో 10 లక్షల మందికి ఈ ఆధునిక సాంకేతికతలో శిక్షణ ఇప్పించవచ్చని నివేదిక పేర్కొంది. 2019 నుంచే ఏఐ ఉద్యోగావకాశాలు వెల్లువెత్తాయి. ఏటా 21 శాతం పెరుగుతూ వచ్చాయని, ఈ రంగంలో నిపుణులకు పారితోషికం ఏటా 11 శాతం పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ, ఈ రంగంలో నిపుణుల లభ్యత మాత్రం అంతగా పెరగలేదు.



# అమెరికాలో కుప్పకూలిన స్టాక్ మార్కెట్



అమెరికా స్టాక్ మార్కెట్లు నేడు ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయాయి. దీంతో ప్రధాన సూచీలైన నాస్‌డాక్, ఎస్ అండ్ పి 500 వరుసగా 4 శాతం, 2.70 శాతం పడిపోయాయి. దీంతో ఏకంగా గంట వ్యవధిలోనే ఏకంగా %వి%4 ట్రిలియన్ల (రూ. 349 లక్షల కోట్లు)ను కోల్పోయింది. 2022 తర్వాత అమెరికాలోని టెక్నాలజీ స్టాక్‌లు అత్యంత పెద్ద ఇంట్రాడే నష్టాలను చవిచూడటం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ అమ్మకాలు కేవలం ఈక్విటీలు మాత్రమే కాకుండా, కార్పొరేట్ బాండ్‌లు, డాలర్, క్రిప్టోకరెన్సీ సహా అనేక ఇతర అంశాలపై కూడా ప్రభావితం చూపించాయి.మరోవైపు అమెరికా బాండ్ ధరలు కూడా పడిపోయాయి. ట్రంప్ సుంకాల నిర్ణయాలు ఆర్థిక పరిణామాలపై ఆందోళనలు సృష్టిస్తున్నాయి. కెనడా, మెక్సికో, చైనాతో సహా అనేక దేశాలపై ట్రంప్ కొత్త సుంకాలను ప్రకటించాయి. అలాగే భారతదేశంపై కూడా సుంకాల ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ చర్యలు ప్రధానంగా వ్యాపారులు, పెట్టుబడిదారులకు అనిశ్చితిని పెంచాయి. ట్రంప్ సుంకాల విధానాలు, ఖర్చు కోతలు అమెరికా ఆర్థిక వ్యవస్థను నెమ్మదింపజేస్తాయని, మాంద్యం ప్రమాదాన్ని పెంచుతాయనే భయాలు నెలకొన్నాయి. దీంతో మదుపర్లు అమ్మకాల వైపు ఆసక్తి చూపారు. ట్రంప్ నిర్ణయాల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల వైపు ఆసక్తి చూపిస్తుండటంతో పెట్టుబడులు తగ్గి, అమ్మకాలు పెరిగాయి.. దీంతో నష్టాల బాటలో షేర్ మార్కెట్ నడుస్తున్నది.ఇక ట్రంప్ సన్నిహితుడు ఎలాన్ మస్క్ కు చెందిన టెస్లా షేర్లు సైతం 15 శాతం మేర కుదేలైంది. అమెరికా సమాఖ్య ప్రభుత్వ షట్ డౌన్, ట్రంప్ దూకుడు నిర్ణయాలు మార్కెట్ ను కుదిపేస్తున్నాయని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా, అంతర్జాతీయంగా బలహీన సంకేతాల నేపథ్యంలో, నేడు భారత స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ కూడా నష్టాల్లో ట్రేడవుతున్నాయి

# హైదరాబాద్, చెన్నైల్లో రెండు కొత్త ప్లాంట్లు

కోల్‌కతా: ఆశీర్వాద్ పైప్స్‌లో వంద శాతం వాటా కలిగిన బెల్జియంకు చెందిన ఫ్లూయిడ్ మేనేజ్‌మెంట్ సంస్థ అలియాక్సిస్ వచ్చే రెండేళ్లలో భారత్‌లో కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా హైదరాబాద్, చెన్నైల్లో రెండు కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది. ఆశీర్వాద్ పైప్స్ సీఈఓ పార్థ సారథి బసు ఈ విషయం వెల్లడించారు. ఈ రెండు కొత్త ప్లాంట్ల ఏర్పాటు కోసం కంపెనీ వచ్చే రెండేళ్లలో రూ.400 కోట్లు ఖర్చు చేయనుంది. కొత్త ప్లాంట్ల ఏర్పాటుతో కంపెనీ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 3 లక్షల టన్నుల నుంచి 4 లక్షల టన్నులకు, మార్కెట్ వాటా ప్రస్తుత 12 శాతం నుంచి 18 శాతానికి పెరుగుతుందని బసు చెప్పారు. దేశ పైపులు, ఫిట్టింగ్స్ మార్కెట్లో అద్భుత అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కొత్త ప్లాంట్లతో పాటు కటక్, దుర్గాపూర్‌లోని రెండు ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యాలను విస్తరించబోతున్నట్లు బసు చెప్పారు.



# బాహుబలి-2 రికార్డును క్రాస్ చేసిన 'ఛావా'



ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం 'ఛావా' బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల ప్రభంజనం సృష్టిస్తోంది. విక్కీ కౌశల్, రష్మిక మందన్న నటించిన ఈ చారిత్రక చిత్రం విమర్శలకు ప్రశంసలను దక్కించుకుని, రికార్డుల మోత మోగిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో విక్కీ కౌశల్ ఛత్రపతి శివాజీ తనయుడు 'శంభాజీ మహరాజ్' పాత్రలో జీవించాడు. కాగా, 'ఛావా' చిత్రం తాజాగా బాహుబలి-2 రికార్డును దాటేసింది. రాజమౌళి-ప్రభాస్ కాంబినేషన్లో వచ్చిన బాహుబలి-2 సినిమా బాలీవుడ్ లో రూ.510 కోట్లు వసూలు చేసింది. ఇప్పుడా కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. కేవలం 25 రోజుల్లోనే రూ.516 కోట్లు వసూలు చేసింది. ఓవరాల్ గా బాలీవుడ్ లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రాల్లో 'ఛావా' 6వ స్థానంలో ఉంది. 'ఛావా' చిత్రం ఫిబ్రవరి 14న రిలీజైంది.

# సినిమాలో అవకాశాలు తగ్గాయి

## యాడ్స్‌తోనే సంపాదిస్తున్నా: ప్రకాష్‌వారియర్

నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమస్ అయ్యింది.తర్వాత సినీరంగంలోకి నటిగా ఎంట్రీ ఇచ్చింది. కథానాయికగా ఆమె నటించిన ఫస్ట్ మూవీ సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా అందులో ఆమె కనిపించిన సీన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో దూసుకుపోయాయి. కట్ చేస్తే.. స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ అం దం, అభినయం కట్టిపడేసిన ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. కానీ సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ బ్యూటీ మాట్లాడుతూ.. తనకు ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదని.. కానీ తాను మాత్రం సోషల్ మీడియా పేజీల ద్వారా ఆదాయం సంపాదిస్తున్నానని తెలిపింది హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క సినిమాతో మలయాళీ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న నటి ప్రియా ప్రకాష్ వారియర్. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఒరు అదార్ లవ్ చిత్రంలోని ఒక పాటలో కన్నుగీటుతూ కనిపించి ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. ఆ తర్వాత నెట్టింట తెగ ట్రెండ్ అయ్యింది. అలాగే మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుంది. ఒక్క రోజులోనే లక్షలాది మంది ఆ నటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటనలు, ప్రమోషన్ ద్వారా దృష్టిని ఆకర్షించింది. దీనివల్ల స్టార్‌కు మంచి ఆదాయం వచ్చింది. ఈ విషయాన్ని ఆ స్టార్ స్వయంగా బహిరంగంగా చెప్పడంతో ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా లేకపోయినా బ్రాండ్ల నుండి ప్రకటనలు వస్తున్నందుకు ఉపశమనం కలిగిస్తోందని తెలిపింది. కానీ తన లక్ష్యం మాత్రం సినిమాల్లో నటించడమే అని తెలిపింది.



# ఎనర్జిటిక్ డ్యాన్స్, గ్లామర్‌తో 'అది దా సర్‌ప్రైజ్'




వెంకీ కుడుముల దర్శకత్వంలో హీరో నితిన్ నటించిన రాబిన్ హుడ్ చిత్రం నుంచి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూడవ సింగిల్ 'అది దా సర్‌ప్రైజ్'ను విడుదల చేశారు. మొదటి రెండు పాటలు బ్లాక్‌బస్టర్స్ అయిన తర్వాత ఈ పాటను ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించింది. టైటిల్‌కి తగినట్లుగా, ఈ పాట కేతికా శర్మ పాత్ర చుట్టూ ఉన్న ఆశ్చర్యకరమైన, హాస్యభరితమైన సంఘటనల శ్రేణిని ప్రదర్శిస్తుంది. జివి ప్రకాష్ కుమార్ బీట్‌లతో కూడిన హై-ఎనర్జీ మాస్ పాటను అందించారు.ఈ ప్రత్యేక పాటలో కేతికా శర్మ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో తన గ్లామర్‌ని జోడించి, పాటను విజువల్ ట్రీట్‌గా మార్చింది. సోషల్ మీడియాలో ఇన్‌స్టంట్ హిట్‌గా నిలిచిన ఈ పాట థియేటర్స్‌లో ప్రేక్షకులను డ్యాన్స్ చేయించేలా పక్కాగా కనిపిస్తుంది. నీతి మోహన్, అనురాగ్ కులకర్ణి తమ అద్భుతమైన గాత్రాలతో ఈ పాటకు ప్రాణం పోశారు. అకాడమీ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసిన సాహిత్యం పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ పాట వైబ్‌కి తగ్గట్టు మంచి ఎనర్జిటిక్‌గా ఉంది. ఈ పాటలో చివరి విజువల్స్‌లో నితిన్, శ్రీలీల కలిసి చేసిన డ్యాన్స్ పాటను నెక్స్ లెవెల్‌కి తీసుకు వెళ్ళింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన రాబిన్‌హుడ్ సినిమా మార్చి 28న పెద్ద తెరపైకి రానుంది.

# రష్మికు మద్దతుగా నిలిచిన కొడవ



కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హెూం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.

# 'చిరంజీవి నన్ను అలా పిలిచారనుకోలేదు..'

అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఇండస్ట్రీలోకి వచ్చి ఆ తర్వాత హీరోగా ఎదిగి.. తనకంటూ ఓ గొప్ప ఫ్యాన్ బేస్ ఏర్పరుకున్నారు నేచురల్ స్టార్ నాని. అయితే ఆయన సినిమాల్లో హీరోగా నటించడమే కాకుండా.. ప్రొడ్యూసర్‌గా కూడా అవతారం ఎత్తారు. 'వాల్‌పోస్టర్ సినిమా' అనే బ్యానర్‌పై ఆయన పలు చిత్రాలను నిర్మించారు. తాజాగా ప్రియదర్శి హీరోగా.. నటించి 'ది కోర్టు : స్టేట్ వర్సెస్ ఎ నోబడి' అనే సినిమాను కూడా నాని నిర్మించారు. ఈ సినిమా మార్చి 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తనకు జరిగిన ఓ అనుభవాన్ని నాని మీడియాతో పంచుకున్నారు. హీరో నాగచైతన్య పెళ్లిలో నాని కారు దిగి వస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవి ఎదురుగా వచ్చారట. ఆయన నానిని చూసి 'ప్రొడ్యూసర్ గారు బాగున్నారా?' అని పలకరిస్తే.. తనను కాదు అని నాని అనుకున్నారట. అశ్వినీదత్ వంటి గొప్ప ప్రొడ్యూసర్లు వస్తున్నారేమో అని వెనక్కి చూస్తే ఎవరూ లేరని నాని చెప్పారు. ఆ తర్వాత చిరంజీవి.. నానిని చూస్తూ 'మిమ్మల్నే ప్రొడ్యూసర్ గారు' అని అని హగ్ ఇవ్వడంతో షాక్ అయ్యాను అని నాని పేర్కొన్నారు.కాగా, 'దసరా' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ సినిమా చేస్తున్నారు. ఆ చిత్రానికి నాని నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. 2026లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉంది.



# నా సినిమా పోస్టర్ పై పేడ కొడితే నాకెలా ఉంటుంది?: రాజేంద్రప్రసాద్



రాజేంద్రప్రసాద్... ఒకానొక సమయంలో తెలుగు సినిమా హాస్యాన్ని పరుగులు పెట్టించిన కథానాయకుడు. రాజేంద్రప్రసాద్ కు ముందు తెలుగు సినిమాలలో హాస్యం ఉంది... ఆ తరువాత కూడా ఉంది. కాకపోతే కథలో అది ఒక భాగంగా మాత్రమే ఉండేది. అలా కాకుండా కథానాయకుడి చుట్టూ తిరిగే హాస్యంతో తనదైన మార్క్ చూపించడంలో రాజేంద్రప్రసాద్ సక్సెస్ అయ్యారు. ఆయన తరువాత ఆ స్థాయిలో ప్రభావితం చేసినవారు లేరనే చెప్పాలి. అలాంటి రాజేంద్రప్రసాద్ తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఒక విషయాన్ని గురించి ప్రస్తావించారు. "ఒక రోజు నేను ఎన్టీ రామారావుగారి దగ్గరికి వెళ్లాను. నేను డల్ గా ఉండటం చూసి ఆయన కారణం అడిగారు. నా సినిమా పోస్టర్ పై 'పేడ' కొట్టారు అని చెప్పాను. ఆ మాట వినగానే ఆయన పెద్దగా నవ్వారు. ఎవరో పనిగట్టుకుని వచ్చి నీ పోస్టర్ పై పేడ కొట్టారు అంటే నువ్వు ఎదుగుతున్నావని అర్థం. దానికి నువ్వు సంతోషపడాలిగాని బాధపడకూడదు" అని అన్నారు."పెద్దాయన ఆ మాట చెప్పిన తరువాత నా ఆలోచనా విధానం మారిపోయింది. అప్పటి నుంచి ఏదైనా పాజిటివ్ గా తీసుకోవడం మొదలుపెట్టాను. సెట్లో రాజేంద్రప్రసాద్ తో కొంచెం కష్టమే అని చెప్పుకుంటూ ఉంటారు. నిజంగానే నేను సెట్లో ఉంటే కాస్త అల్లరిగా... గొడవగానే ఉంటుంది. సీన్ పర్ఫెక్ట్ గా రావడం కోసం వంశీ, నేను పోట్లాడుకునే వాళ్లం. నిజంగానే నేను కాస్త తేడా అయితే రేలంగి నరసింహారావు నాతో 35 సినిమాలు ఎందుకు తీస్తారు? క్రియేటివిటీ విషయంలో గొడవపడటంలో తప్పు లేదు" అని అన్నారు.